PLATINUM JUBILEE YEAR

Visit Internet Edition @ www.jaminryot.com

స్థాపకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు

పూర్వసంపాదకులు: నెల్లూరు శ్రీరామమూర్తి

# జమీన్ రైతు

సంపుటి:76 | సంచిక:6 | 11.2.2005 | శుక్రవారం | 12పేజీలు | విడిప్రతి : రూ.3.00

డి.ఆర్.ఉత్తమలో విందుల పసందు

♦ బర్త్‌డే పార్టీలు, ఎంగేజ్‌మెంటు ఫంక్షన్లు, వివాహాలు తదితర శుభకార్యాలకు,కార్పొరేట్ మీటింగులు, సెమినార్లు, గెట్ టుగేదర్లు మరియు కాన్ఫరెన్స్‌లకు అత్యాధునిక వసతులతో, అన్ని హంగులతో బేంక్వేట్ హాల్స్ (అన్ని రకముల ఎలక్ట్రానిక్ - సౌండ్, మ్యూజిక్, వీడియో పరికరములతో సహా)

♦ ప్రతి రోజూ వివిధ రకాల వెజ్&నాన్‌వెజ్ స్పెషల్ బఫే లంచ్ రూ. 160/-లకే

మరిన్ని వసతులతో మీకు స్వాగతం పలికే

మీ డి.ఆర్.ఉత్తమ ★ ★ ★ హోటల్

D R UTTHAMA HOTEL

23/976, Dhandayudha Puram, Nellore-3. Phones : 2317777 - 10 Lines

నిన్నటి వరకు

## ఎదురులేని రారాజు!

కాంగ్రెస్ రాజకీయాలు విచిత్రంగా వుంటాయి. ఎప్పుడేమి జరుగుతుందో కనిపెట్టడం కనికట్టు విద్య తెలిసిన వాడికి అసాధ్యం. ముందు రోజు వరకు వసంత మాసం మనోల్లాసం కన్పిస్తుంది; ప్రక్క రోజుకల్లా గ్రీష్మ తాపం వుడకాడిస్తుంది. తుఫాను గాలి సైతం చలింపచేయలేని బలీయ నాయకత్వం వలె కన్పిస్తుంది; ఆ మరుక్షణం రెండు కాళ్లు నేల మీద పెట్టి నిలబడలేని బలహీనత సాక్షాత్కరిస్తుంది. అంతలో ఎంతో మార్పు ఒక్క కాంగ్రెస్ రాజకీయాలకే చెల్లు. రాష్ట్రంలో డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రభుత్వం ఇప్పుడు ఈ విచిత్ర లక్షణాలన్నిటినీ ఎదుర్కొంటున్నది.

రాజశేఖరరెడ్డి అధికారంలోకి వచ్చి పట్టుమని పది నెలలు కూడా కాలేదు. అద్వితీయము, అనుపమానం అయిన ప్రజాదరణతో అధికారంలోకి వచ్చారాయన. కాంగ్రెస్ సాంప్రదాయం ప్రకారం అధిష్టానం అనుగ్రహంతో ఢిల్లీ నుంచి దిగుమతి చేసిన ముఖ్యమంత్రి కాదు; ప్రజలలో తనకంటూ ఒక గుర్తింపు, గౌరవం, ఆరాధన పొంది, స్వతంత్ర వ్యక్తిత్వంతో ఎన్నికల్లో పోటీకి నిలిచారాయన. గెలిచిన ఎమ్మెల్యేలలో ముప్పాతిక భాగం ఆయన స్వంత మనుషులు. మంత్రివర్గం సైతం ఆయన స్వయం రూపకల్పితం. రాష్ట్రంలోని తతిమా అగ్ర నేతలెవరూ రాజశేఖరరెడ్డి పెత్తనాన్ని ప్రశ్నించే పరిస్థితిలో లేరు. అసమ్మతి అనే పదానికి ఇంత వరకు ఆస్కారమే లేదు. కార్పొరేషన్ పదవుల పంపకం కూడా తన ఇష్టానుసారం, తన స్వంత అనుచర వర్గాన్ని సృష్టించి పంచే తీరులో చేశారు. రాజశేఖరరెడ్డి అంటే ఇష్టం లేని వారు, ఆయన నుంచి పదవులు పొందలేము అని నిర్ధారణకు వచ్చిన వారు కూడా మౌనంగా ఇంటి పట్టున వుండి పోవడం తప్ప బయటపడి ఒక్క మాట మాట్లాడే పరిస్థితి లేదు. తాము తొందరపడి ఏమి మాట్లాడినా తమ వెంట కలిసి వచ్చే వారు ఎవరూ లేరు అన్న నిరాశ; ఢిల్లీస్థాయిలో తమ గోడు విన్పించుకునే వారు లేరు అనే నిర్ధారణ అందుకు కారణం. కనీసం మరొక సంవత్సరం పాటు రాజశేఖరరెడ్డికి ఎదురు లేదు అనే నిశ్చితాభిప్రాయం నెలకొని వుండినది - ఒక వారం క్రితం వరకు.



సత్యనారాయణ రావు ముఖ్యమంత్రి పనితీరు మీద, కెవిపి రామచంద్రరావు

నేటి నుంచి

## అందరి ముందూ దోషి!

ఈ ఒక్క వారంలో ఆ పరిస్థితి పూర్తిగా తలక్రిందులు. లెక్కలేనన్ని సమస్యలు, సంఘటనలు ఒక్కుమ్మడిన పైనబడి ముఖ్యమంత్రిని వుక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. నక్సలైట్లతో చర్చల హనీమూన్ ముగిసి కలహ వాతావరణం ఏర్పడడం ప్రథమ సమస్య. ఆ వెంటనే పరిటాల రవి హత్య, అందులో స్వయానా తన కుమారుడికి ప్రమేయం అన్న నింద; ఆ హత్యా దుర్ఘటనను తెలుగుదేశం అధినేత చంద్రబాబు ప్రధానమంత్రి స్థాయి వరకు తీసుకవెళ్లి ఆగం చేయడం; సోనియాగాంధీ కూడా ఈ విషయంలో అసహనానికి గురైనారన్న వార్తలు; కేంద్ర రక్షణ మంత్రి ప్రణబ్ ముఖర్జీ పనిగట్టుకుని రాష్ట్రానికి వచ్చి - ఆంధ్రప్రదేశ్‌లో శాంతి భద్రతల పరిస్థితి నేపాల్‌ను తలపింప చేస్తున్నదని వ్యాఖ్య చేయడం; అమెరికన్ రాయబారి వ్యాఖ్యానం; పుండు మీద కారం చల్లినట్లు దేముళ్ల మంత్రి సత్యనారాయణ రావు ముఖ్యమంత్రి పనితీరు మీద, కెవిపి రామచంద్రరావు మీద విమర్శలు గుప్పించడం; దానికి సిడబ్ల్యూసి సభ్యుడు వెంకటస్వామి వంత పాడడం. పరిపాలనా పరంగా, రాజకీయంగా, అధిష్టానం పక్షంగా, ఆత్మగౌరవ రూపంగా ఒకేసారి ఇన్ని సమస్యలు

తరువాయి 6వ పేజీలో

## నలుగుడు పడని నక్సల్స్ సమస్య!

నక్సలైట్లతో చర్చలు జరపడం కొరివితో తల గోక్కున్నట్లుగా పరిణమించింది. ఇక చర్చలు జరిగే అవకాశమే లేదు. ఆ వాతావరణం లేశ మాత్రం కూడా కనుచూపు మేరలో కన్పించడం లేదు. అట్లని వారిపై విరుచుక పడే పరిస్థితి లేదు. చర్చల కోసం చాలా మందిని ముగ్గులోకి దించింది రాష్ట్ర ప్రభుత్వం. వరవరరావు, గద్దర్, కళ్యాణ రావు వంటి నక్సల్ ప్రతినిధులు; బాల గోపాల్, కన్నాభిరాన్ వంటి పౌర హక్కుల నాయకులు; ఎస్ఆర్ శంకరన్, పొత్తూరి వెంకటేశ్వరరావు వంటి మధ్యవర్తులు; పిసిసి అధ్యక్షుడు కేశవరావు, మర్రి శశిధర్ రెడ్డి వంటి పెద్ద మనుషులు చాలా మందే ఈ సమస్యలో తమ తమ తలలు దూర్చారు. ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకోవాలన్నా వీరందరినీ సముదాయించుకోక తప్పని పరిస్థితి ఏర్పడి వుంది ఇప్పుడు. ఆయుధాల విసర్జన లేకుండా చర్చలు జరపడం వృధా అన్నది ప్రభుత్వ, పోలీసు వర్గాల భావన. అందుకు నక్సల్స్ సుతరాము అంగీకరించడం లేదు. ఆయుధాలు వదలడం అంటే తమ విప్లవ సిద్ధాంతాన్ని, వుద్యమాన్ని వదిలి వేయడంగానే భావిస్తున్నారు వారు. ఏమి సాధించామని విప్లవాన్ని విరమించుకోవాలి అని అడుగుతున్నారు వారు. మేము ఆయుధాలు పట్టుకునే తిరుగుతాము; విప్లవ పోరాటం చేస్తాము; కానీ మీతో మాత్రం చర్చలు జరుపుతాము; అందువల్ల మా జోలికి మీరు రాకూడదు; మేముండే అడవులలోకి పోలీసులను పంపకూడదు అని బెదరిస్తున్నారు వారు. ప్రభుత్వానికి తల కొట్టేసినట్లుగా వుంది ఈ పరిస్థితి.

చర్చలకు సానుకూల వాతావరణం సృష్టించడం కోసం నక్సల్స్‌కు ఎక్కడలేని స్వేచ్ఛ కల్పించాడు ముఖ్యమంత్రి. రెడ్ కార్పెట్ స్వాగతాలు పలికించాడు. దాదాపు ఆరు నెలల పాటు పోలీసు నిర్బంధాన్ని పూర్తిగా విరమించారు. వారు ఏమి చేసినా అడగలేదు. చందాల ద్వారా నిధులు సేకరించి, వాటితో ఆయుధాలు సమకూర్చుకుంటున్నారని తెలిసినా; పెద్ద ఎత్తున గిరిజన తండాలలోని నిరుద్యోగ యువకులను జీతాల ప్రాతిపదికన తీసుకుని, సైన్యాన్ని రూపొందిస్తున్నారని తెలిసినా

తరువాయి 7వ పేజీలో

కోస్తా ప్రాంతాల అన్ని రకాల కట్టడాలకు అనువైనది... అత్యంత పటిష్టమయినది... శక్తి వంతమైనది...

కరోజన్, క్లోరైడ్స్ మరియు సల్ఫేట్ తాకిడి నుండి మీ ఇంటిని సురక్షితంగా కాపాడేది...

పెన్నా సిమెంట్ వారి

పెన్నా సురక్ష ™

Penna Cement Industries Limited

Plot No. 703, Sriniketan Colony, Road No. 3, Banjara Hills, Hyderabad- 500 034. Phone: 91-40-23353945, 23353950, 23353952

Fax: 91-40-23353951 Website: www.pennacements.com, E.mail: marketing@pennacements.com

## నక్సల్స్

మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వం మౌనం వహించింది. వారిలో విశ్వాసం కల్గిస్తే మొగమాటానికైనా హింసాయుత మార్గం విడనాడుతారన్న ఆశ ముఖ్యమంత్రి మనసులో ఏదో ఒక మూల కొట్టుకలాడుతుండడం వల్లనే వారికి అంత స్వేచ్ఛ ప్రసాదించారాయన. అయితే ఒక వ్యక్తి మొగమాటం కోసం సిద్ధాంత ప్రేరిత వుద్యమాన్ని వదులుకునే అవివేకులు కారు కదా నక్సలైట్లు? ఆ అవకాశాన్ని వారు పూర్తిగా సద్వినియోగం చేసుకుని తమ వుద్యమాన్ని మరింత బలోపేతం చేసుకున్నారు. ఇప్పుడిక ప్రభుత్వంతో వారికి పనిలేదు. తొమ్మిదేళ్ల చంద్రబాబు పాలనలో నిర్వీర్యమై పోయిన తమ ఆయుధ పాటవం మరొకసారి పునరుజ్జీవితం అయ్యింది కాబట్టి మళ్లీ పోరుబాటకు తరలి వెళ్లిపోయారు వారు. అయితే ఈ పరిణామం ముఖ్యమంత్రిని, రాష్ట్ర ప్రభుత్వాన్ని, పోలీసు శాఖను అన్ని విధాలా ఇబ్బంది పెడుతున్నది. రాష్ట్రాన్ని నేపాల్‌తో పోల్చి పరువు తీశాడు కేంద్ర రక్షణ మంత్రి ప్రణబ్ ముఖర్జీ. అమెరికన్ రాయబారి వ్యాఖ్యా సోనియా గాంధీ దృష్టికి వెళ్లి, తాను సమర్ధుడిని కాను అనే అభిప్రాయం ఆమెలో కల్పించింది. పోలీసు ఉన్నతాధికారులు మేము మొదటే చెప్తే విన్నారా అంటూ గుర్రుమంటున్నారు. మరొక ప్రక్క పల్లెలలో నివసించే ఎంపిటీసి, జడ్పీటీసి, సర్పంచ్ స్థాయి ప్రజా ప్రతినిధుల పరిస్థితి హృదయ విదారకరంగా వుంది. ఏ క్షణంలో తమ ప్రాణాలు పోతాయోనన్న భయంతో హడలి చస్తున్నారు వారు. ఎమ్మెల్యేల స్థాయి వరకు మాత్రమే ప్రభుత్వం గన్‌మెన్ సౌకర్యాన్ని సమకూరుస్తున్నది. క్రింది స్థాయిలో ఎవరి చావు వారు చావవలసిందే. ఎమ్మెల్యేల వలె హైదరాబాద్‌లో మకాం పెట్టే స్తోమత వారికి లేదు. అట్లని గ్రామాలలో వుంటే ప్రాణాలకే ప్రమాదం. అందువల్ల నక్సలైట్లతో పేచీ వద్దు అని ప్రభుత్వంపై వత్తిడి తెస్తున్నారు. వారి గోడు ఆలకించి, సరేనంటే ఇక నక్సల్స్‌కు పట్టపగ్గాలు వుండవు. నక్సల్స్‌తో యుద్ధం మళ్లీ మొదలు పెడితే రాజకీయంగా, పెద్ద మనుషుల పరంగా విపరీతమైన వత్తిడి వస్తున్నది. కేంద్రం ఒక ప్రక్క పరిస్థితి అదుపు తప్పుతున్నదని హెచ్చరిస్తూనే - చర్చలు మీ ఇష్టం అంటున్నది. ఏమి చేయాలో, ఎటు నడవాలో పాలుపోవడం లేదు ముఖ్యమంత్రికి.

సమిష్టి భద్రతలు కాపాడవలసిన బాధ్యత ప్రకారం చూస్తే నక్సల్స్‌తో సమరం తప్పనిసరి. కానీ అందుకు అవసరమైన రాజకీయ ప్రేరణ, పోలీసులలో మనోస్థైర్యం లేవు ఇప్పుడు. రాజకీయంగా స్వంత పార్టీ వారే కాళ్లు పట్టుకుని క్రిందకు లాగుతుంటే ఇక పోరాడేది ఎట్లా? ఎంతో సున్నితమైన ఈ సమస్యను పరిష్కరించడం రాజశేఖరరెడ్డి గారి విజ్ఞతకు, ప్రతిష్టకు, పరిపాలనా దక్షతకు ఒక పరీక్ష వంటిదనడం నిజం. అందులో ఆయన నెగ్గుతాడో లేదో వేచి చూడవలసిందే. రెండింటిలో ఏది జరిగినా దాని ప్రభావం మాత్రం ప్రజల మీద, రాష్ట్రం మీద అపారంగా వుంటుంది.

## సణుగుడు

2వ పేజీ తరువాయి

పుకారు; కోర్టు హాలు లోపల కేసు విచారణ ప్రారంభమై నా తరఫు న్యాయవాదులు వాదన మొదలు పెట్టేవరకు ఎవరిలోనూ నమ్మకం వుండేది కాదు - నేను కేసు కొనసాగిస్తాను - అని. ఏమీ లేని ఒంటరి వాడిని కాబట్టే - ఆ సందేహాలు, అనుమానాలు. వాటన్నిటినీ అధిగమించి ఇంత వరకు ఈ పోరాటం జరపగలిగాను అంటే అందుకు కారణం 'జమీన్‌రైతు' స్థాపకుల నుంచి నేను పొందిన ప్రేరణ; 'జమీన్‌రైతు' పాఠకుల నుంచి ఎప్పటికప్పుడు అందిన ఆదరణ మాత్రమే. వారందరికీ నా వందనాలు.

## నెల్లూరు ముచ్చట్లు

6వ పేజీ తరువాయి

డికెడబ్ల్యు కాలేజి ఆంధ్రోపన్యాసకులు డాక్టర్ భీమకుర్తి వెంకటేశ్వరరావు, రామకృష్ణ పరమహంస గూర్చి మాట్లాడి, సభా పోషకులు మలుచూరు ధర్మారెడ్డి చేతుల మీదుగా సన్మానం పొందుతారు.



బుచ్చిరెడ్డిపాళెంలో స్కూల్ పిల్లలకు కంటి అద్దాలు అందజేస్తున్న మండల అధ్యక్షుడు ఏటూరి శివరామకృష్ణారెడ్డి.

## శ్రీకృష్ణ దేవరాయ జయంతి

నెల్లూరు వర్ధమాన సమాజం నేతృత్వంలో 21తేది టౌన్‌హాల్‌లో శ్రీకృష్ణ దేవరాయ జయంతి సభ జరుగుతుంది. తణుకుకు చెందిన కోట వేంకట లక్ష్మీ నరసింహం 'అముక్త మాల్యద' గూర్చి మాట్లాడి సభాపోషకులు పూనూరు పోలారెడ్డి చేతుల మీదుగా సన్మానం పొందుతారు.

## అవినీతి పీఠం

5వ పేజీ తరువాయి

కుడు వంటా నరసయ్యకు 2500 రూపాయల పెన్షన్ వస్తుంటే ఆ కుటుంబంలో భార్యకు, కుమారుడికి వృద్ధాప్య పింఛన్ మంజూరు చేయించాడని అంటున్నారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో రిటైర్ై పెన్షన్ తీసుకొంటున్న జలదంకి వేంకటయ్య, నాగయ్యలకు వృద్ధాప్య పింఛన్లు మంజూరు చేయించడంతో అసలు వృద్ధులు నష్టపోయామంటున్నారు. కరవు పింఛన్లు, ఇతర వ్యవహారాల్లో కార్యదర్శి చేతివాటం చూపుతున్నాడని ఆరోపిస్తున్నారు. కార్యదర్శిని అదుపులో పెట్టాలని ప్రజలు, అధికార్లను కోరుతున్నారు.

**కొనుగోలు / అమ్మకము**

అన్ని రకముల స్థిరాస్తుల కొనుగోలు మరియు అమ్మకమునకు సంప్రదించ వలసినది.

**పి.గోపాలరెడ్డి, లిటైర్డ్ ఏంఓ**

**బాలాజీ రియల్ ఎస్టేట్స్**

16/2909/1, జవహర్‌లాల్ నెహ్రూ రోడ్డు, ఏఆర్‌సి సెంటర్, ముత్తుకూరు రోడ్డు, నెల్లూరు. సెల్: 93471 05297



# చతుర్థ వర్ధంతి

పూజ్యులు

## కీ॥శే॥ మన్నెమేల రమణారెడ్డి గారు

(లేబూరు గ్రామం, నెల్లూరు జిల్లా)

స్వర్గస్తులై 16.02.2005 నాటికి
నాలుగు సంవత్సరాలు గడుస్తున్న సందర్భంగా
వారి పవిత్రాత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ..

| కుమారులు | | కోడళ్ళు |
|---|---|---|
| మన్నెమేల గోపాలరెడ్డి | - | కామాక్షమ్మ |
| మన్నెమేల కోదండరామిరెడ్డి | - | అరుణమ్మ |
| మన్నెమేల కోటారెడ్డి | - | హైమావతమ్మ |
| మన్నెమేల చంద్రశేఖర్‌రెడ్డి | - | శైలజ |
| **కుమార్తెలు** | - | **అల్లుళ్ళు** |
| పాముూరు హైమావతమ్మ | - | వెంకురెడ్డి |
| దువ్వూరు రాజేశ్వరమ్మ | - | భక్తవత్సలరెడ్డి |



మరియు మనవళ్ళు-మనవరాళ్ళు
ముని మనవళ్ళు-ముని మనవరాళ్ళు

**కీ॥శే॥ మన్నెమేల రమణారెడ్డి**

అరాధన : వారి స్మృత్యంకంగా 'అరాధన' కార్యక్రమము తేది 16.02.2005 బుధవారం లేబూరు గ్రామమునందు జరుగును. బంధుమిత్రులకు తెలియజేయడమైనది.



# ద్వితీయ వర్ధంతి



స్వయం కృషితో అభివృద్ధిలోకి వచ్చి ఎల్ల వేళలా మా అభివృద్ధిని కాంక్షించి
మమ్ము తన గుండెలలో దాచుకున్న ప్రేమ మయుడు, మా ఇంటి ఇలవేల్పు







జననం
2-12-1931

మరణం
5-2-2003

# శ్రీ గూడూరు భాస్కరరామిరెడ్డి గారు

(మాజీ మున్సిపల్ కౌన్సిలర్, నెల్లూరు)

మీరు మా మధ్యలేరన్న నిజాన్ని నమ్మలేకున్నాం.
మీరు భువిలో వున్నా, దివిలో వున్నా మీ ఆశీస్సులే మాకు శ్రీరామరక్ష

**భార్య :** గూడూరు రత్నమ్మ

**కుమారులు - కోడళ్ళు :** గూడూరు మాధవరెడ్డి - అనిత
గూడూరు మహేష్‌రెడ్డి M.Tech., M.S., (U.S.A) - శ్రీదేవి B.Tech., (U.S.A)

**కుమార్తె :** ఎస్.మైథిలి

**మనుమలు - మనుమరాండ్రు :** శివరూపేష్, లక్ష్మీలాస్య, సాయిమణితేజ, అశ్రిత (U.S.A), బావిక (U.S.A)

Edited, Printed and Published by N. Dolendra Prasad. Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore.